# ఒక
# వెళ్ళి
# పోతాను

ఎం. ఎస్. నాయుడు

oka velli pothanu

july 2001

© author

m. s. naidu
18-5-34
ayodhyaramapuram
samalkot-533440

naaidu@gmail.com

Rs.50/-

మిత్రులకి

## చివర్నుంచి

కాయితం చివర నుంచొని
ఎగరడానికో దూకడానికో ప్రయత్నం

చావు-

నోరు మెదపకుండా మనలో మనం మాట్లాడుకోవడం
కన్నీళ్ళని కాళ్ళకింద వెల్తురుగా పరుచుకుని
ప్రయాణించడం

# ద్వేషం

ఇక్కడొక మొహం
నీ వంక చూసీ చూడనట్టు

నువ్వు నవ్వితే వచ్చే చప్పుడులా
నువ్వు మనసులోపల కొన్ని పదాలతో
ఏదో చెప్పుకుంటున్నట్టు ఏడ్చినపుడు

ఆ మొహం
ఇక్కడ నిన్ను చూసే చూడనట్టు ఉంటుంది

మొద్దు చర్మాలతో
వర్షం పడితే

మెత్తటి మృత్యువు
ఎముకల్లో నిద్రపోతుంటే

కళ్ళల్లోకి వెళ్ళే రంగులన్నీ
రక్తంలో కాలిపోతుంటే

అక్కడొక
గడ్డాల్లేని దు:ఖమో
బట్టతలల కన్నీళ్ళో
అంధుల్లా

నీ వంకకే ఏమీ ఎరగనట్టు చూస్తూ ఉంటాయి
మొహం మోహం లేకపోతే
మనం పలకరించుకోలేం

## వీపులో పొగ

అపుడు
మర్చిపోవాల్సిన వాక్యాల్లో
గుడ్లు తేలేసాను

ఒక లోనికి
వెళ్ళే తిరుగుతున్న
అస్పర్శ

ఇంకెంతసేపు
ఈ గదిలో
బాల్యం

తాకొద్దు
ఆనందం వడలిపోవచ్చు
దిగులు సంతోషంతో

విసుగు నీడ
జరగటం లేదు
ఏ పక్కకీ

ఈ భిక్షువు
చేతుల్లోంచి
నీ కళ్ళని తీసుకో

లాక్కోకు
సిద్ధంగా లేను
నీది అపరాధి ప్రేమే

తొంగి చూడు
గడియారం వీపులో
పొగాకు వాసన

# పొలిమేరలో ప్రియుడొకడు

ఈ వాక్యం చనిపోతుంది
అక్షరాల్లేని కన్నీళ్ళతో మిగిలిపోవాలి

జీవితం
మృత్యువుని దానం చేస్తోంది

ప్రయాణిస్తున్న గాలి
ప్రయాణం చేసొచ్చిన పడవ ఒకచోట ఆగిపోతాయి
ఏదీ అలసిపోదు ప్రయాణానంతరం

ఎప్పుడూ మరొక కొత్త సంబంధం
విధ్వంసంతోనే అంతమౌతుంది

కాలం నిండుచూలాలు

ఈ వాక్యం మళ్ళీ పుట్టదు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=644**